[Telugu]

అక్టోబర్ 2018

ప్రియమైన గ్రేడ్ 4 నుండి 12 వ గ్రేడ్ విద్యార్థుల తల్లిదండ్రులు/సంరక్షకులకు,

పీల్ డిస్ట్రిక్ట్ స్కూల్ బోర్డ్‌లో, విద్యార్థులు అందరూ వ్యక్తిగతమైన శ్రేష్టతను సాధించడానికి, మేము చాలా ఉత్తమమైన శిక్షణ పర్యావరణాన్ని అందజేయడానికి నిబద్ధతతో ఉన్నాము. దీనిని చేయడానికి, మేము విద్యార్థులు మరియు వారి కుటుంబాల అవసరాలను తప్పక అర్థం చేసుకోవాలి. ఈ పనిలో మాకు సహాయపడటానికి, వచ్చే నెలలో మేము మా మొదటి *స్టూడెంట్* సెన్సెస్ ప్రారంభిస్తున్నామని ప్రకటించడానికి సంతోషిస్తున్నాము.

నవంబర్ 19 నుండి 30, 2018 సమయంలో, గ్రేడ్ 4 నుండి 12 లో ఉన్న విద్యార్థులు తరగతిలో *స్టూడెంట్* సెన్సెస్ పూర్తి చేయడానికి ఆహ్వానింపబడతారు. ప్రశ్నావళులు పూర్తి చేయడానికి సుమారుగా ఒక తరగతి పీరియడ్ పడుతుంది మరియు విద్యార్థులను వారి గురించి, పాఠశాలలో మరియు వెలుపల వారి అనుభవాల గురించి అడిగే ప్రశ్నలు ఉంటాయి. కిండర్‌గార్టెన్ నుండి గ్రేడ్ 3 లో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు/సంరక్షకులు, వారి పిల్ల(ల) తరపున నింపడానికి ఒక ప్రశ్నావళిని అందుకుంటారు.

సెన్సస్ కనుగొన్న విషయాలు బోర్డ్ మరియు మా పాఠశాలలకు వీటిలో సహాయపడతాయి:

- విద్యార్థులని మరియు పాఠశాల సమాజాలను మెరుగుగా అర్థం చేసుకోవడానికి
- విద్యార్థి విజయానికి, అవరోధాల గుర్తించి మరియు తొలగించడానికి చేర్చుకోవడం మరియు క్షేమానికి
- ప్రభావితమైన కార్యక్రమాలు స్థాపించడానికి మరియు వనరులు ఎక్కడ అధికంగా అవసరమో తిరిగి కేటాయించడానికి

*స్టూడెంట్* సెన్సెస్ గోప్యమైనద, కానీ ఇది అనామకం కాదు. సేకరించబడిన జవాబులు అన్నీ ఒక భద్రమైన, గోప్యమైన డేటాబేస్‌లో నిల్వచేయబడతాయి మరియు అధీకృత పరిశోధన సిబ్బంది ద్వారా మాత్రమే ప్రాప్యత చేయబడి పీల్ విద్యార్థుల ధోరణులు గుర్తించబడి మరియు సంగ్రహించ బడతాయి. వ్యక్తిగత విద్యార్థి ప్రశ్నావళులు విశ్లేషించబడవు. విద్యార్థుల నుండి సేకరించే సమాచారంలో ఏకాంతత మరియు గోప్యనీయత యొక్క అత్యధిక స్థాయికి పీల్ బోర్డ్ నిబద్ధతతో ఉన్నది మరియు మునిసిపల్ ఫ్రీడం ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ ప్రైవసీ యాక్ట్ (MFIPPA)లో తెలుపబడిన ఏకాంతత అవసరాలను అనుసరిస్తుంది. *స్టూడెట్* సెన్సెస్ నుండి సేకరించబడిన సమాచారం ఎడ్యుకేషన్ చట్టం (R.S.O. 1990, c. E. 2, సవరించినది) క్రింద విద్యాసంబంధ మరియు పరిశోధన ఉద్దేశ్యాలకు మాత్రమే.

***స్యూడెంట్* సెన్సెస్ *అందరి* విద్యార్థుల స్వరాన్ని ప్రతిభింబించేట్లు ఉండటం ముఖ్యము—మేము ఎన్ని ఎక్కువ జవాబలు అందుకుంటే, కార్యక్రమాలు చేపట్టడం మరియు సూచన తెలిపి మరియు అభివృద్ధి చేయడానికి సహాయంగా డేటా మరింత ప్రభావితంగా ఉంటుంది. *స్టూడెంట్* సెన్సెస్ లో మీ బిడ్డ పాల్గొనకూడదని మీరు నిర్ణయించుకుంటే, దయచేసి క్రింది పత్రముని పూర్తి చేయండి మరియు దానిని మీ బిడ్డ యొక్క పాఠశాలకు నవంబర్ 14, 2018 లోపు తిరిగి ఇవ్వండి.**

మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే, ఈ లేఖ వెనుక ఉన్న వాస్తవ పత్రాన్ని దయచేసి సమీక్షించండి. మీరు www.peelschools.org/studentcensus ని కూడా సందర్శించవచ్చు లేదా పీల్ బోర్డ్స్ రీసర్చ్ అండ్ అకౌంటబిలిటీ డిపార్ట్మెంటుని 905-890-1010 వద్ద ఎక్స్టెన్షన్ 3523 లేదా studentcensus@peelsb.com వద్ద సంప్రదించవచ్చు.

ఎప్పటిలాగే, మేము విజయం, నమ్మకం మరియు ఆశని ప్రతి విద్యార్థిలో ప్రేరేపిస్తాము, కావున మీ నిరంతర మద్దతుకి మేము ధన్యవాదాలు తెలుపుతున్నాము.



పీటర్ జోషువా

డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్

--------------------------------------------------------------------------------------------------------

మీ బిడ్డ *స్టూడెంట్* సెన్సెస్ **లో** **పాల్గొనకూడదని** మీరు అనుకుంటే **మాత్రమే** ఈ విభాగాన్ని పూర్తి చేయండి. దయచేసి ఈ విభాగాన్ని చింపి, దీనిని మీ బిడ్డ యొక్క పాఠశాలకి **నవంబర్ 14, 2018 నాటికి** తిరిగి ఇవ్వండి.

నా బిడ, ________________________________________, 2018 *స్టూడెంట్* సెన్సెస్‌లో పాల్గొనడం నాకు ఇష్టం **లేదు.**

(విద్యార్థి పేరు ముద్రించండి)

తల్లి లేదా తండ్రి/సంరక్షకుడి పేరు: ______________________________ సంతకం: ________________________________________

## తరచుగా అడిగే ప్రశ్నలు

**పీల్ డిస్ట్రిక్ట్ స్కూల్ బోర్డ్ యొక్క *స్టూడెంట్* సెన్సెస్ ఉద్దేశ్యం ఏమిటి?**

సెన్సస్ కనుగొన్న విషయాలు బోర్డ్ మరియు మా పాఠశాలలకు వీటిలో సహాయపడతాయి:

- విద్యార్థులని మరియు పాఠశాల సమాజాలను మెరుగుగా అర్థం చేసుకోవడానికి
- విద్యార్థి విజయానికి, అవరోధాల గుర్తించి మరియు తొలగించడానికి చేర్చుకోవడం మరియు క్షేమానికి
- ప్రభావితమైన కార్యక్రమాలు స్థాపించడానికి మరియు వనరులు ఎక్కడ అధికంగా అవసరమో తిరిగి కేటాయించడానికి

***స్టూడెంట్* సెన్సెస్ లో ఎటువంటి రకమైన ప్రశ్నలు చేర్చబడి ఉన్నాయి?**

***స్టూడెంట్* సెన్సెస్‌లో విద్యార్థి గుర్తింపు, కుటుంబ లక్షణాలు, పాఠశాల అనుభవాలు మరియు విద్యార్థి క్షేమం గురించి సుమారు 30 బహుళైచ్ఛిక ప్రశ్నలు ఉంటాయి.**

**సెన్సెస్‌లో ఉన్న ప్రతీ ప్రశ్నకి నా బిడ్డ జవాబు ఇవ్వాలా?**

స్టూడెట్ సెన్సెస్  స్వచ్ఛందమైనది. విద్యార్థులు లేదా తల్లిదండ్రులు/సంరక్షకులు జవాబులు ఇవ్వకూడదు అనుకుంటే వారు ప్రశ్నలను వదిలేయవచ్చు లేదా అస్సలు పాల్గొనకూడదని కూడా వారు ఎంపిక చేసుకోవచ్చు అయితే, పూర్తి చేసే రేటు ఎక్కువగా ఉంటే, పాఠశాల అభివృద్ధి మరియు కార్యక్రమ ప్రణాళిక కొరకు ఎక్కువ మరియు మరింత విశ్వసనీయమైన సమాచారం ఉంటుంది.

**నా బిడ్డ పాల్గొనడానికి ముందు నేను *స్టూడెట్* సెన్సెస్ నకలు ఒక దానిని చూడవచ్చా?**

సెన్సెస్ యొక్క నకలు [www.peelschools.org/studentcensus](http://www.peelschools.org/studentcensus) వద్ద అందుబాటులో ఉంటుంది.

**నా బిడ్డ ఇచ్చే జవాబులు గోప్యంగా ఎలా ఉంచబడతాయి?**

సెన్సెస్ విద్యార్థులకు పంపిణీ చేసినప్పుడు, అందులో విద్యార్థుల పేరుతో ఒక ఇన్సర్ట్ ఉంటుంది. ఈ పేజీ మాత్రమే విద్యార్థి యొక్క గుర్తింపుని కలిగి ఉంటుంది. వారి పూర్తి చేసిన సెన్సెస్ సమర్పించడానికి ముందు ఈ ఇన్సర్ట్‌ని తొలగించమని విద్యార్థులకు సూచించబడుతుంది. పూర్తి చేయబడిన ప్రశ్నావళులు వ్యక్తిగతంగా గుర్తించగలిగే సమాచారాన్ని దానిలో కలిగి ఉండవు మరియు విద్యార్థి ద్వారా ఒక కవరులో సీల్ చేయబడతాయి. ఒక ప్రశ్న గురించి విద్యార్థులకు స్పష్టత అవసరమైతే బోధనా సిబ్బంది అందుబాటులో ఉంటారు, కానీ విద్యార్థి యొక్క ఏకాంతతని పరిరక్షించడానికి వీలుగా వారు ఏ జవాబులను చూడరు.

పూర్తి చేయబడిన ప్రశ్నావళులు—గుర్తించదగు సమాచారం (ఉదా. విద్యార్థి పేరు లేదా సంఖ్య) లేకుండా—ఒక కవరులో విద్యార్థి ద్వారా సీల్ చేయబడుతుంది మరియు జవాబులు స్కాన్ చేసి, ప్రాసెస్ చేయడానికి పీల్ బోర్డ్ ద్వారా ఒప్పందం చేసుకున్న ఒక బాహ్య కంపెనీ ద్వారా భద్రంగా షిప్ చేయబడతాయి. ఈ గోప్యమైన డేటాబేస్ రీసర్చ్ సిబ్బంది ద్వారా, విశ్లేషణ మరియు పరిశోధన ఉద్దేశ్యాలకు మాత్రమే పీల్ బోర్డ్ కొరకు ప్రాప్తి చేయబడుతుంది. ఈ స్టెప్స్ మునిసిపల్ ఫ్రీడం ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ ప్రైవసీ చట్టాన్ని (MFIPPA) ప్రకారం అమలు చేయబడుతున్నాయి.

**ఒక గోప్యనీయమైన సెన్సెస్ మరియు అనామక సెన్సెస్ మధ్య బేధము ఏమిటి?**

*స్టూడెంట్* సెన్సెస్  గోప్యనీయమైనద, కానీ ఇది అనామకం కాదు. సెన్సెస్ ప్రశ్నావళులు ప్రతి విద్యార్థి యొక్క ఐడి సంఖ్యతో ఒక ప్రత్యేకమైన జోడింపుతో లేబుల్ చేయబడతాయి. ఈ ప్రత్యేకమైన కోడ్ బోర్డ్ యొక్క రీసర్చ్ డిపార్ట్మెంట్ జవాబులను విశ్లేషించడానికి వీలు కల్పిస్తుంది కాగా గతంలో సేకరించబడిన ఇతర డేటాని (ఉదా. చిరునామా, ఇంట్లో మాట్లాడే భాషలు, గ్రేడ్లు మొదలగునవి) కూడా ఉపయోగించడం ఫలితంగా పీల్ విద్యార్థుల యొక్క అవగాహనను మరింత క్షుణ్ణంగా ఇస్తుంది. వ్యక్తిగత డేటా—ఒక విద్యార్థి పేరు లేదా ఐడి సంఖ్య—విద్యార్థి దానిని పూర్తి చేస్తున్నప్పుడు ప్రశ్నావళిలో కనిపించదు. విద్యార్థుల ద్వారా అందజేయబడిన సమాచారం గోప్యనీయంగా ఉండే డట్లు ఇది నిశ్చయపరుస్తుంది.

**సెన్సెస్ డేటా ఎలా ఉపయోగించబడుతుంది?**

జవాబులు ప్రాసెస్ చేయబడి, విశ్లేషించబడిన తరువాత, పీల్ బోర్డ్ యొక్క రీసర్చ్ డిపార్ట్మెంట్ బోర్డ్ మరియు పాఠశాల కార్యక్రమాలు మరియు సూచన కొరకు నిర్ణయం చేయడానికి సహాయం తెలపడానికి నివేదికల శ్రేణిని సమర్పిస్తుంది. సంగ్రహపరచబడిన డేటా సామాజిక భాగస్వాములు మరియు ప్రభుత్వ ఏజెన్సీలతో వారి సమాజాలలో అవసరాలను ఉత్తమంగా చేరుకోవడానికి వారి సేవలు మెరుగుపరుచుకోవడనికి సహాయంగా కూడా పంచుకోబడవచ్చు. డేటా నివేదికలు లేదా విశ్లేషణ ఎన్నడూ ఒక విద్యార్థి పై ఉండదు. చట్టపరంగా, పీల్ బోర్డ్ వ్యక్తిగతీకరించబడిన సమాచారాన్ని ఎరైనా విద్యార్థి/తల్లిదండ్రి కి వెళ్ళడి చేయలేదు.